# షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువ పట్టభద్రుల కోసం వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక శిక్షణ

వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే నిరుద్యోగ గ్రాడ్యుయేట్ యువతకు, ఐ. సి. ఏ. ఆర్ – భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్‌లో జూన్ 30 మరియు జూలై 1 తేదీలలో రెండు రోజుల పాటు వ్యవస్థాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా, మైక్రోబియల్ బయోపెస్టిసైడ్స్, బయోపాలిమర్ సాంకేతికతలు, ఆయిల్ ప్రాసెసింగ్ యూనిట్, భూసార పరీక్ష కేంద్రం, విత్తనోత్పత్తి వంటి యూనిట్ల స్థాపనకు అవసరమైన అంశాలను వివరంగా తెలియజేయడం జరుగుతుంది. వాటి స్థాపనకు అవసరమైన పెట్టుబడి రుణాలు, సబ్సిడీ పథకాలు తదితర అంశాలపై నాబార్డు అధికారులు, ఏజి హబ్ సీఈఓ విజయ్ గారు మరియు వివిధ రంగాల నిష్ణాతులతో అవగాహన కల్పించబడును. కనీసం ఇంటర్మీడియేట్ లేదా డిగ్రీ పూర్తి చేసి, 35 సంవత్సరాల లోపు వయసులో ఉన్న ఆసక్తిగల షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువత ఈ శిక్షణలో పాల్గొనవచ్చు. శిక్షణా కాలంలో ఉచిత భోజనం మరియు వసతి సౌకర్యం కల్పించబడును. పేరును నమోదు చేసుకోవడానికి సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: డా. ఎ. చౌడప్ప – 8247371710 (సీనియర్ రీసెర్చ్ ఫెలో) మరియు పి. అశ్వని – 9398319106 (యంగ్ ప్రొఫెషనల్).